ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIII/71/2022**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 07.09.2022 (బుధవారం) నుండి 11.09.2022 (ఆదివారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో **అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు** వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 27-37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల **తేలికపాటి నుండి** ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 31-38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

హెచ్చరిక

రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాబోవు ఐదు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పొలంలో నుండి మురుగు నీటిని తీసివేయడానికి కాలువలు చేసుకోవాలి.
- రాబోవు ఐదు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాలకు నీరు పెట్టడం మరియు పిచికారి చేయడం వాయిదా వేయాలి.

వరి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పిలకలు లేదా దుబ్బు చేసే దశలో గల వరి పంటలో కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశమున్నది. ఒక వేళ గమనించినట్లయితే నివారణకు, 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు లేదా 4 కిలోల క్లోరాంట్రినిలిప్రోల్ 0.4జి గుళికలను వేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో బాక్టీరియా ఎండు తెగులు సోకే అవకాశం కలదు నివారణకు 30 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ + 2 గ్రా. ప్లాంటోమైసిన్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో ఉల్లికోడు ఆశించే అవకాశం ఉన్నందున పురుగు ఉధృతిని గమనించవలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో తాటాకు తెగులు గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజోన్నలో బాక్టీరియా కాండం కుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినాచో నివారణకు తెగులు ఆశించిన మొక్కలను పొలము నుండి తీసి దూరంగా పారవేయాలి. మురుగు నీటి కాలువలు ఏర్పరుచుకొని మొక్కజొన్నలో నీళ్ళు నిలబడకుండా తీసివేయాలి. 35% క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పౌడర్ ను ఎకరాకు 4-5 కిలోల చొప్పున సాళ్ళలో వెదజల్లాలి.

## ప్రత్తి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తిలో పేనుబంక గమనించడమైనది. నివారణకు 5 మి.లీ వేపనూనె + 0.25 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో తామర పురుగులు మరియు పచ్చదోమ గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా ఫ్లోనికామిడ్ లేదా 0.75 మి.లీ. సల్ఫాక్సాఫ్లోర్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పండాకు తెగులు గమనించినట్లయితే మెగ్నీషియం ధాతు లోప నివారణకు 10 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో బ్యాక్టీరియా ఆకు మచ్చ తెగులు నివారించడానికి 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించడమైనది. పురుగు ఉనికిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని వరుసగా 3 రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు గమనించినట్లయితే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు, 1.5 గ్రా. థయోడికార్బ్ లేదా 2 మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## సోయాచిక్కుడు

- సోయాచిక్కుడు పంటలో కాండం తొలిచే ఈగ గమనించడమైనది. నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడు పంటలో పెంకు పురుగు గమనించడమైనది. నివారనకు, పురుగు గమనించిన వెంటనే 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో ఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 2.5 గ్రా. కార్బెండజి మ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోర్పైరిఫాస్ లేదా 1 మి.లీ. నోవల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కంది

- **ప్రస్తుత పరిస్థితులలో కందిలో 5 గ్రా. మల్టి-కె ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో ఫైటాఫ్తోర ఎండుతెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు గమనించినచో, నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో ఆకుచుట్టు పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు గమనించినచో, నివారణకు 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కూరగాయలు

- టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

## పశుపోషణ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231